వరదముంపు లేకుండా చర్యలు:ఎమ్మెల్యే

మల్కాజిగిరి డివిజన్ బాలసరస్వతినగర్ వద్ద నిర్మాణంలో ఉన్న నాలాను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజిగిరి, జూన్ 15: వరదముంపు లేకుండా చర్యలు తీసుకంటామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. శనివారం మల్కాజిగిరి డివిజన్ బాలసరస్వతినగర్ వద్ద నాలాను ఎమ్మెల్యే పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నాలా నిర్మాణపనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఈఈ లక్ష్మణ్, డీఈ మహేష్, ఏఈ దీపక్, మాజీ కార్పొరేటర్ జగదీష్‌గౌడ్, పరశురాంరెడ్డి, వెంకన్న, శ్రీనివాస్‌గౌడ్, రముయాదవ్, సతీష్, శ్రీకాంత్, రాములు, విఠల్, సాయి, సూరి, బాలకృష్ణగుప్త తదితరులు పాల్గొన్నారు.

పోటీ ప్రపంచంలో విద్యార్థిని రాణించాలి

పోటీ ప్రపంచంలో విద్యార్థినులు రాణించాలని ఎమ్మెల్యే మర్రి సూచించారు. శనివారం మౌలాలిలోని మైనార్టీ రెసిడెన్సియల్ కాలేజీ విద్యార్థినులు లాసెట్‌లో 9వ ర్యాంకు సాధించిన విద్యార్థిని అహమతుల్ల వహీద్, ఇంటర్ ఫస్ట్ ఇయర్‌లో 500లకు 492 మార్కులు సాధించిన విద్యార్థినులను ఎమ్మెల్యే సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కవిత, మాధవి, మధుమతి, విజయ్‌కుమార్, సంతోష్‌కుమార్,ఉమ్మే ఐమన్, నాయకులు అమీనుద్దిన్, సత్యనారాయణ, భాగ్యనంద్, ఇబ్రహీం, వంశీ ముదిరాజ్, మారుతి ప్రసాద్, సంతోష్, మహేష్, జోగు శ్రీను, కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

నైపుణ్యంతోనే సమాజంలో గుర్తింపు

విద్యార్థినులకు పట్టాలు అందజేస్తున్న ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి

మేడ్చల్, జూన్ 15: విద్యార్థినులు తమ నైపుణ్యంతో సమాజంలో మంచి గుర్తింపు సాధించాలని మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. శనివారం గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ మైసమ్మగూడ మల్లారెడ్డి మహిళా ఇంజినీరింగ్ కళాశాల 13వ గ్రాడ్యుయేషన్ డే ఘనంగా నిర్వహించారు. ఉత్తమ విద్యార్థులను సత్కరించి మల్లారెడ్డి పట్టాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో మహిళలే కీలకంగా వ్యవహరించి, ఉన్నత స్థానాల్లో నిలవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్‌జీఐ డైరెక్టర్ షాలినీరెడ్డి, కార్యదర్శి మహేందర్‌రెడ్డి,ప్రిన్సిపాల్ మాధవిలత, డీన్, హెచ్‌ఓడీ, ఆధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు

భూగర్భ డ్రైనేజీ పనులు ప్రారంభం


యూజీడీ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

కాప్రా, జూన్ 15: కాప్రాడివిజన్ పరిధిలోని అరుణ్‌కాలనీ, వినాయక్‌నగర్, సీఎస్‌నగర్ కాలనీల్లో రూ.48.50లక్షలతో చేపట్టే భూగర్భడ్రైనేజీ పనులకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కాప్రాడివిజన్ కార్పొరేటర్ స్వర్ణరాజు ముఖ్యఅతిథులుగా హాజరై శనివారం భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలనీల్లో భూగర్భడ్రైనేజీ, నీటి సమస్యల పరిష్కారం కోసం అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు. కాలనీ సమస్యల పరిష్కారం కోసం కృషిచేస్తున్న ఎమ్మెల్యే,కార్పొరేటర్‌ను కాలనీవాసులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో జలమండలి డీజీఎం సతీష్, ఏఈ రోహిత్, కాలనీల ప్రతినిధులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించాలి

జోనల్ కమిషనర్ పంకజకు వినతి పత్రం ఇస్తున్న కార్పొరేటర్ శ్రీవాణి

రామంతాపూర్, జూన్ 15 : రామంతాపూర్ డివిజన్‌లోని ఇంద్రానగర్ మెట్లగల్లి, భరత్‌నగర్,రోడ్డునంబర్ 2,3 శ్రీనివాసపురం సీసీ రోడ్లు,స్ట్రామ్ వాటర్, శాంతినగర్‌లో డ్రైన్ తదితర సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శనివారం డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్‌రావు ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ పంకజకు వినతి పత్రం సమర్పించారు. వెంటనే స్పందించిన కమిషనర్ పంకజ సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఈ అశోక్ రెడ్డి పాల్గొన్నారు.

ప్రభుత్వ దవాఖానలోనే నాణ్యమైన వైద్యం

జన ఆరోగ్య సమితి కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్లు, ప్రజాప్రతినిధులు

జవహర్‌నగర్, జూన్ 15: సర్కారు దవాఖానలోనే నాణ్యమైన వైద్యం అందుతుందని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ శుష్మ అన్నారు. జవహర్‌నగర్ కార్పొరేషన్ పరిధిలోని పీహెచ్‌సీలో శనివారం జన ఆరోగ్య సమితి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శుష్మ మాట్లాడుతూ గర్భిణులకు క్రమ తప్పకుండా వైద్యం అందిస్తున్నామని, సాధారణ కాన్పులకు అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్, కార్పొరేటర్ లావణ్యసతీష్‌గౌడ్, ఆరోగ్య విస్తరణ అధికారి షౌకత్‌అలీ, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీని మరింత అభివృద్ధి చేస్తాం..

మాట్లాడుతున్న మున్సిపల్ వైర్మన్ చంద్రారెడ్డి

మేడ్చల్ కలెక్టరేట్, జూన్ 15 : అందరి సహకారంతో నాగారం మున్సిపాలిటీని మరింత అభివృద్ధి చేస్తామని మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి అన్నారు. శనివారం మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ అధ్యక్షతన సాధారణ సమావేశాన్ని నిర్వహించారు. 20వార్డుల్లో మురికి కాలువలు, సీసీ రోడ్లు, హరితహారానికి రూ. 6కోట్ల 48 లక్షలు, పారిశుధ్య పనులకు రూ. 20 లక్షలు కేటాయిస్తు తీర్మానం చేశారు.కార్యక్రమంలో కమిషనర్ రాజేందర్‌కుమార్, వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్, మేనేజర్ చంద్రశేఖర్, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్స్ నిర్మూలనపై విద్యార్థులకు అవగాహన

మేడ్చల్ కలెక్టరేట్: రాంపల్లి ప్రభుత్వ పాఠశాల, బండ్లగూడ పల్లవి స్కూల్‌లో శనివారం మాదకద్రావ్యాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమాలను కీసర పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో సీఐ వెంకటయ్య,ఎస్ఐలు మధు, హరిప్రసాద్, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

మహిళల మెడల్లో నుంచి బంగారు పుస్తెలతాడు చోరీ

శామీర్‌పేట: మూడుచింతలపల్లి మండల పరిధి కేశవరం,అనంతారంగ్రామాల్లో మహిళల మెడలో నుంచి బంగారు పుస్తెలతాళ్లు గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లిన ఘటన శనివారం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం... కేశవరం గ్రామానికి చెందిన గోనె రత్నమ్మ తన ఇంటి వద్ద నిలబడి ఉండగా శనివారం ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు నలుపు రంగు బైక్‌పై ఆమె వద్దకు వచ్చి హిందీలో ఏదో అడిగారు వారికి ఆమె సమాధానం చెప్పేలోపే ఆమె మెడలో ఉన్న రెండు తులాల పుస్తెల తాడును లాక్కొని పారిపోయారు. దీంతో ఆమె అరుపులు కేకలు వేయగా స్థానిక యువత వారిని వెంబడించగా వారు దొరకలేదు. అదేవిధంగా అనంతారం గ్రామానికి బత్తు సత్యలక్ష్మి గ్రామపంచాయతీ వద్ద నిలబడి ఉండగా నలుపు రంగు బైక్‌పై గుర్తు తెలియని యువకులు వచ్చి ఆమె మెడలో ఉన్న ముడు తులాలు పుస్తె తాడు లాక్కొని పోరిపోయారు. ఇరువురి ఫిర్యాదు మేరకు సీఐ శ్రీనాథ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాడు.

సీసీ కెమెరాలు, విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలి

పంచాయతీ కార్యదర్శికి వినతి పత్రం అందజేస్తున్న శామీర్‌పేట గ్రామస్తులు

శామీర్‌పేట, జూన్ 15: శామీర్‌పేట గ్రామ ప్రధాన రోడ్డులో సీసీ కెమెరాలు, విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని గ్రామ యువకులు, గ్రామస్తులు కోరారు. శనివారం ఈ మేరకు పంచాయతీ కార్యదర్శి మౌనికను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని ప్రధాన చౌరస్తాలు, కూడళ్లు, గ్రామ ఇన్-ఔట్ రోడ్లపై సీసీ కెమెరాల ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. అదే విధంగా ఆరెంజ్ బౌల్ చౌరస్తా నుంచి బస్టాండ్ వరకు, సబ్ రిజిస్టార్ ఆఫీస్, బ్యాంకులు, పోలీస్ స్టేషన్, చౌరస్తాల వద్ద పబ్లిక్ టాయిలెట్స్ ఏర్పాటు చేయాలని గ్రామంలో ప్రధాన రోడ్డు, కూడళ్ల వద్ద వీధి దీపాలు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్‌గౌడ్, రాకేశ్, ప్రభాకర్, డీజీఎన్ ప్రసాద్ పాల్గొన్నారు.

ప్రాణాలు కాపాడేందుకు డాక్టరే కానక్కర్లేదు..

తుర్కపల్లిలో రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న నిర్వాహకులు

బోడుప్పల్, జూన్15: ప్రాణాలను కాపాడేందుకు డాక్టర్లే కానవసంలేదని రక్తదాతలుగా మరితే వందల మంది ప్రాణాలు కాపాడవచ్చని రెడ్ క్రాస్ సంస్థ పేర్కొంది. శనివారం ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని పురస్కరించుకుని బోడుప్పల్ పల్లవి మోడల్ స్కూల్‌లో రెడ్‌క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాలకు అనూహ్య స్పందన వచ్చింది. రక్తదానం చేయడానికి తల్లిదండ్రులు, స్కూల్ యాజమాన్యం, ఉపాధ్యాయులు, సిబ్బంది ఉత్సాహం చూపించారు. రక్తదాతలకు ప్రశంసాపత్రాలు, అల్పాహారాన్ని అందించారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ సుశీల్‌కుమార్, ప్రిన్స్‌పాల్ తనూజ పాల్గొన్నారు.

40 మంది రక్తదానం

శామీర్‌పేట: రక్తదానం చేసేందుకు యువత ముందుకు రావాలని సినిమా డైరెక్టర్ బాబు, సింగర్ విజయలక్ష్మి అన్నారు. మ్యూజిక్ డైరెక్టర్ చక్రీ జయంతి సందర్భంగా శామీర్‌పేట మండలం తుర్కపల్లి గ్రామంలోని ప్రగతి యువజన సంఘం ఆధ్వర్యంలో చక్రీ తమ్ముడు మహిత్ నారాయణ్, ఆర్టిస్ట్ నారా విజయలక్ష్మీ శనివారం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో 40 మంది రక్తదానం చేశారు. ఈ సందర్భంగా రక్తదానం చేసిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

ఎమ్మెల్యే కృష్ణారావుకు పరామర్శ

అనారోగ్యంతో బాధపడుతున్న కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుంటున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, ఎమ్మెల్సీ నవీన్ -మేడ్చల్

డ్రైనేజీ సమస్య తలెత్తకుండా చర్యలు

డ్రైనేజీ క్లీనింగ్‌ను పరిశీలిస్తున్న కార్పొరేటర్ బొంతు శ్రీదేవియాదవ్

మల్లాపూర్, జూన్ 15: చర్లపల్లి డివిజన్ పరిధిలోని కాలనీల్లో డ్రైనేజీ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నట్లు కార్పొరేటర్ బొంతు శ్రీదేవియాదవ్ తెలిపారు. శనివారం ఆమె చర్లపల్లి డివిజన్ భరత్‌నగర్‌కాలనీలో డ్రైనేజీ సమస్యను తెలుసుకొని మున్సిపల్ సిబ్బందితో ఓవర్ ఫ్లో అయిన డ్రైనేజీ పైపులైన్లను బకెట్ క్లీనింగ్ ద్వారా శుభ్రం చేపించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు చెత్త ప్లాస్టిక్ వ్యర్థాలను ఓపెన్ నాలాల్లో వేయకుండా జీహెచ్‌ఎంసీ స్వచ్ఛ ఆటో కార్మికులకు అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ కీర్తి, డివిజన్ నాయకులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు. అలాగే చర్లపల్లి డివిజన్ కుషాయిగూడ జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పాఠ్య పుస్తకాలను కార్పొరేటర్ బొంతు శ్రీదేవియాదవ్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాపిరెడ్డి, ఉపాధ్యాయులు, స్థానిక నేతలు పాల్గొన్నారు.

ఇద్దరు అదృశ్యం

మోనిక (ఫైల్) సత్యనారాయణచారి (ఫైల్)

పీర్జాదిగూడ, జూన్15: వేర్వేరు చోట్ల ఇద్దరు అదృశ్యమైన సంఘటన మేడిపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం...బోడుప్పల్ హేమనగర్ కాలనీకి చెందిన కె.మోనిక (22) గృహిణి. ఈనెల 9వ తేదీన ఉదయం ఇంట్లో ఎవరికి చెప్పకుండా బయటకు వెళ్లి తిరిగి రాలేదు. దీంతో కుటుంబసభ్యులు ఆచూకీ వెతికినా ఫలితం లేకపోవడంతో శనివారం మేడిపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.అలాగే ఘట్‌కేసర్ మండలం నారపల్లి సదాశివనగర్‌కు చెందిన చెన్నోజు సత్యనారాయణచారి (39) ప్రైవేటు ఉద్యోగి. ఈనెల 5న పనిపై బయటకు వెళ్లి తిరిగి రాలేదు. దీంతో కుటుంబసభ్యులు ఆచూకీ కోసం వెతికినా ఫలితం లేకపోవడంతో శనివారం మేడిపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

సీఎంఆర్‌లో సీఎస్ఐ స్టూడెంట్ చాప్టర్ ప్రారంభం

కార్యక్రమంలో పాల్గొన్న ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ దేవదాసు, సీఎస్ఐ ప్రతినిధులు

మేడ్చల్,జూన్ 15: గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ కండ్లకోయలోని సీఎంఆర్ సెట్‌లో శనివారం సీఎస్ఐ(కంప్యూటర్ సైన్స్ ఆఫ్ ఇండియా) స్టూడెంట్ చాప్టర్ పునరుద్ధరించారు. ఈ కార్యక్రమానికి సి.ఎస్.ఐ ప్రతినిధులు శ్రీనివాస్, శరత్‌బాబు ముఖ్యఅతిథులుగా విచ్చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎస్ఐ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రజలు, విద్యార్థులకు కంప్యూటర్ పరిజ్ఞానం, ఇంటర్నెట్, సైబర్ సెక్యూరిటీ తదతర విషయాలపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు భాగస్వాములై గ్రామీణులలో చైతన్యం తీసుకురావాలని సూచించారు. డిజిటల్ అక్షరాస్యత లేని కారణంగా పలువురు గ్రామీణ ప్రజల్లో సైబర్ నేరాలకు బలవుతున్నారని, దీన్ని అడ్డుకోవాల్సిన బాధ్యత సీఎస్‌సీ విద్యార్థులపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ దేవదాసు, సీఎస్‌సీఈ, సీఎస్‌ఈహెచ్‌ఓ శివస్కంద, డీన్‌ఎఫ్‌ఎసి వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

అక్రమ కట్టడాలను ఊపేక్షించం

జవహర్‌నగర్, జూన్ 15: జవహర్‌నగర్ కార్పొరేషన్‌లో అక్రమ కట్టడాలను ఊపేక్షించబోమని, అక్రమార్కులపై కేసులు నమోదు చేస్తామని కాప్రా రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ శ్రీలక్ష్మి హెచ్చరించారు. శనివారం జవహర్‌నగర్‌లోని ప్రభుత్వ భూముల్లో నిర్మించిన నిర్మాణాలను రెవెన్యూ సిబ్బందితో కలిసి కూల్చివేయించారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది కాసీరాం, రవిపాల్గొన్నారు.

మున్సిపాలిటీ అభివృద్ధికి నిధులు కేటాయించాలి

ఎంపీ ఈటల రాజేందర్‌ను సన్మానిస్తున్న పోచారం ప్రజా ప్రతినిధులు

ఘట్‌కేసర్,జూన్15: మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్‌ను పోచారం ప్రజా ప్రతినిధులు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు.చైర్మన్ కొండల్‌రెడ్డి ఆధ్వర్యంలో వైస్ చైర్మన్ రెడ్యానాయక్,కౌన్సిలర్లు బి.హరిప్రసాద్‌రావు,రాజశేఖర్,సాయిరెడ్డి, మహేశ్,రవీందర్,నాయకులతో కలిసి శామీర్‌పేట్‌లోని ఈటల నివాసానికి వెళ్లి పుష్పగుచ్చం అందజేసి శాలువతో సన్మానించారు.ఈ సందర్భంగా పోచారం నాయకులు మాట్లాడుతూ18 వార్డులు ఉన్న మున్సిపాలిటీ సంపూర్ణ అభివృద్ధికి ఎంపీ నిధులు కేటాయించాలని కోరారు.అన్నోజిగూడ ఎన్‌టీపీసీ చౌరస్తా వద్ద వరంగల్ ప్రధాన రోడ్డుపై ప్రజలు రోడ్డు దాటుతున్న సమయంలో ప్రమాదాలు జరుగుతున్నాయని, ఇక్కడ అండర్‌పాస్ బిడ్జ్జి నిర్మించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. స్పందించిన ఎంపీ మున్సిపాలిటీ అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.

ముత్యాలమ్మకు పూజలు

జవహర్‌నగర్, జూన్ 15: జవహర్‌నగర్ కార్పొరేషన్ 15వ డివిజన్ శాంతినగర్‌లో శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి ఆలయ వార్షికోత్సవాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మేయర్ కావ్య హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

దరఖాస్తుల ఆహ్వానం

శామీర్‌పేట, జూన్ 15:తెలంగాణ మైనార్టీ గురుకుల మేడ్చల్ బాలుర పాఠశాల, కళాశాలలో నాన్ మైనార్టీల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు శనివారం కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణ ప్రకటనలో పేర్కొన్నారు. మూడుచింతలపల్లి మండలం జగ్గంగూడ గ్రామ పరిధిలోని తెలంగాణ మైనార్టీ గురుకుల మేడ్చల్ బాలుర పాఠశాల, కళాశాలల నాన్-మైనార్టీ(బీసీ, ఎస్సీ, ఎస్టీ) కేటగిరిల్లో 6వ నుంచి 8వ తరగతి వరకు పరిమితి సంఖ్యలో ఖాళీలను భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పేర్కొన్నారు. ఖాళీలను వచ్చిన దరఖాస్తుల ఆధారంగా లక్కీ డిప్ నిర్వహించి విద్యార్థులను ఎంపిక చేస్తామన్నారు. దరఖాస్తు చేసుకొని వారు ఈనెల 19న పత్రాలను తీసుకుని స్కూల్‌లో హాజరుకావాలని కోరారు. 9వ తరగతి ప్రవేశం కోసం విద్యార్థులకు పరీక్ష నిర్వహించి ప్రతిభ ఆధారంగా ఎంపిక చేసుకుంటామన్నారు. అలాగే కళాశాల స్థాయిలో ఎంపీసీ, బైపీసీ, గ్రూప్స్‌లో బీసీ-2, క్రిస్టియన్-2, ముస్లిం మైనార్టీ-22 విద్యార్థుల ఖాళీలున్నాయని పేర్కొన్నారు.

టెండర్లకు దరఖాస్తుల స్వీకరణ

శామీర్‌పేట, జూన్ 15 : తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పీజీ కళాశాల జగద్గిరిగుట్ట(శామీర్‌పేట)లో పారిశుధ్య టెండర్లకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఇష్రత్ శనివారం ప్రకటనలో పేర్కొన్నారు. టెండర్లకు ఆసక్తి గల వారు ఈ నెల 25వ తేదీ వరకు దరఖాస్తులు చేసుకోవచ్చునని పేర్కొన్నారు. దరఖాస్తు కోసం రూ.1 వెయ్యి డీడీ రూపంలో శామీర్‌పేట కళాశాలలో సమర్పించాలన్నారు. దరఖాస్తుల స్వీకరణ ఉదయం 10 నుంచి సాయంత్రం 4 గంటల వరకు చేసుకోవచ్చునని పేర్కొన్నారు. పూర్తి వివరాల కోసం 9392697760 నెంబర్‌కు సంప్రదించాలని కోరారు.

సర్కారు భూమిని కాపాడాలి

మేడ్చల్ రూరల్, జూన్ 15: మేడ్చల్ మండలంలోని రావల్‌కోల్ గ్రామంలో కబ్జాకు గురైన ప్రభుత్వ భూమిని కాపాడాలని ఆ గ్రామానికి చెందిన మేడ్చల్ వైస్ ఎంపీపీ వెంకటేశ్ ఓ ప్రకటనలో కోరాడు. గ్రామ శివారులోని సర్వే నంబర్ 642, 643లోని ఐదు ఎకరాల ప్రభుత్వ భూమిని కొంతమంది రియర్టర్లు కబ్జా చేశారని ఆరోపించాడు. ఆ భూమిలో గత 12 సంవత్సరాల క్రితం గ్రామ ప్రజల నీటి అవసరాల కోసం వేసిన బోరును సైతం కబ్జా చేసి స్థలానికి దర్జాగా కాంపౌండ్ వాల్ ఏర్పాటు ప్లాట్లు చేసి విక్రయాలు జరిపారని తెలిపారు. కబ్జాకు గురైన ప్రభుత్వ స్థలంలో కబ్జాదారులు ప్లాట్లుగా మార్చి విక్రయించారని, ప్రస్తుతం అక్కడ ఇండ్ల నిర్మాణాలు కూడా జరుగుతున్నాయని పేర్కొన్నాడు. ఈ విషయంపై గతంలో మేడ్చల్ తహసీల్దార్ కార్యాలయంలో ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించాడు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ప్రభుత్వ భూమిని కబ్జా నుండి కాపాడాలని కోరాడు.

భక్తులకు అన్నదానం

కీసర, జూన్ 15: కీసర మండలం చీర్యాల్ శ్రీ లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో శనివారం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆలయ చైర్మన్ లక్ష్మీనారాయణగౌడ్ తెలిపారు.

రేషన్ బియ్యాన్ని తరలిస్తున్న ఇద్దరి అరెస్టు

మల్కాజిగిరి, జూన్ 15: అక్రమంగా రేషన్ బియ్యాన్ని తరలిస్తున్న ఇద్దరిని అరెస్టు చేసిన సంఘటన అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. క్రైం ఇన్‌స్పెక్టర్ రాజేందర్‌గౌడ్ కథనం ప్రకారం.. మచ్చబోల్లారంలో పోలీసులు వాహనాలను తనిఖీ చేస్తుండగా 28క్వింటాళ్ల బియంతో ఉన్న రెండు ఆటోలను ఆపి బోమ్మలరామారం జీవురాల తండాకు చెందిన ఇస్లావత్‌పాండు,భిక్షపతి, కేతావత్ బద్యలను ప్రశ్నించారు. పోలీసులు తనిఖీలు చేస్తుండగా భిక్షపతి పారిపోయాడు. ఆటోలతో పాటు బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని ఇద్దరిని రిమాండుకు తరలించారు.

పోచమ్మ గుడి స్థలాన్ని సర్వే చేయండి

కాప్రా, జూన్ 15: కాప్రాడివిజన్ కాప్రా గ్రామం సర్వే నంబర్ 400కు సమీపంలో సుమారు 0.05 గుంటల స్థలంలో ఉన్న పోచమ్మ గుడికి సంబంధించిన స్థలాన్ని సర్వే చేయాలని కోరుతూ స్థానికులు శనివారం కాప్రా తహసీల్దార్‌కు వినతిపత్రం ఇచ్చారు. ఓ వ్యక్తి ఆ గుడి తన స్థలంలో ఉన్నదని అడ్డుకుంటున్నారని,సర్వేనంబర్ 400కు సంబంధించిన స్థలం తన పేర ఉన్నట్టు కాగితాలు సృష్టించి అమ్ముకునేందుకు యత్నిస్తున్నట్టు వారు ఆరోపించారు. అందువల్ల సదరు సర్వేనంబర్ స్థలంలో గుడులు ఉన్న 0.05 గుంటల స్థలం ఎవరికి చెందినదో నిర్ధారించాలని వారు తహసీల్దార్‌కు విజ్ఞప్తి చేశారు.

IN THE COURT OF THE HON"BLE PRINCIPLE DISTRICT &SESSIONS JUDGE CUM FAMILY COURT, AT: MALKAJGIRI.
O.S. No: 1236 of 2015
Between:
Smt. Manukonda Dayamani ...Plaintiff
And
Smt. Raheemunnisa Begum & Others ...Defendants
To
Syed Sharfuddin S/o.Late Syed Azizuddin, Aged about 52 year, Occ: Business, R/o. H.No.10-471, First Floor, PVN Colony, New Mirjalaguda, Malkajgiri, Hyderabad - 500 047 ...Defendant No.3
Please take notice that the plaintiff 1) Smt. Manukonda Dayamani, has instituted the above suit for specific performance and the same is posted to 26-06-2024 at 10.30 A.M. for your appearance before the Hon'ble Court on **26-06-2024 at 10.30 A.M.** if you fail to appear in person or through Advocate the matter will decided on merits.
(BY ORDER OF THE HON'BLE COURT)
V.V.RAMANA &
T.SWAMI, G. Sai Teja
B. Padmavathi & Advocates
#Flat No.G1, G2, Mani Plaza
H.No.6-2-101/7/A & B,
New Bhoiguda, Secunderabad-500003
Hyderabad, Date: 15-06-2024

IN THE COURT OF THE HONOURABLE PRINCIPAL DISTRICT JUDGE, MEDCHAL-MALKAJGIRI DISTRICT : AT MALKAJGIRI
Tr. O.P. NO. 26 Of 2023
Between:
Dr. Challa Sri Rama Reddy and others ...Petitioners
AND
A.K. George and Others ...Respondents
To
1. M/s. Sai Sandeep Infra projects, Rep. by Managing Partner K.Sandeep Kumar Reddy, S/o. K.Linga Reddy, Aged about 36 years, Occ: Business, O/o. P.No. 11, H.No. 5-66/2, V.V. Nagar, Habsiguda, Hyderabad-7.
2. Vanteru Venugopal Reddy, S/o. V.Narsimha Reddy, Aged about 39 years, Occ: Business, R/o. F.No. 301, Sri Sai Colony, Sri Ram Nagar Colony, Near Uppal Bus Depot, Peerzadiguda, R.R. District-500 039, T.S.
(Respondents No. 5 and 6 in Tr. O.P. NO. 26 Of 2023)
Sir, Please take notice that the above-named Petitioners have filed above-referred Transfer Petition against you and others seeking transfer of O.S.No. 131 of 2021 pending on the file of the Honourable Additional Senior Civil Judge to the Court of the Honourable II Additional District Judge, Medchal-Malkajgiri District, at Medchal to be tried along with O.S. No. 224 of 22019. The above matter is posted on 05-07-2024 for your appearance. You are required to appear before the above-mentioned Court on 05-07-2024 at 10.30AM, either in person or through an advocate, and submit your objections if any, failing which the matter will be heard in your absence.
BY ORDER OF THE COURT
Sd/- VENKATESH DESHPANDE, Advocate
2-1-514/4/1, Nallakunta, Hyderabad-500 044,
Ph.No. 9246546840,
Email: vard1601deshpande@gmail.com

PUBLIC NOTICE
Under the instructions my clients Smt. K.Rajya Lakshmi the General Public are hereby informed that my client has filed a Suit for Permanent Injunction vide O.S. No. 319 Of 2024 on the file of Hon'ble IInd Addl. Junior Civil Judge cum VI Addl. M.M. Courts Medchal Malkajgiri District, At : L.B.Nagar, against Smt. Batte Padma, Smt. Boinakar Swapna, Batte Raju and Batte Naresh, in respect of the below mentioned schedule of property.
"All that the Agricultural Land admeasuring Ac. 2.00 guntas forming part of Survey No. 59 (59/1) Situated at Edulabad Village, Ghatkesar Mandal, Medchal-Malkajg